

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 25 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 14

## తెలంగాణ ప్రజల సేవే బిఆర్ఎస్ లక్ష్యం

### గులాబీ పండుగను విమర్శిస్తే ఊరుకోం..!

రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఎల్కతుర్తి సభాస్థలిలో ఏర్పాట్ల పరిశీలన



ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ప్రజలకు సేవ చేయడమే బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం ఎల్కతుర్తి మండలంలో జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం సమీక్షించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..2001 లో బి ఆర్ ఎస్ ఆవిర్భవించినప్పటి నుండి ప్రతి సంవత్సరం ఈ పండుగను జరుపుకుంటామన్నారు. 27న జరగబోయే గులాబీ పండుగను విమర్శిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కెసిఆర్ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు చూపి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. 16 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని పార్టీగా మిగతా 2లో..




# మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం

- దేశంలో అత్యుత్తమ సరెండర్ పాలసీని అమలు చేస్తున్న తెలంగాణ
- జనవరి 2025 నుండి ఇప్పటి వరకు పోలీసుల ఎదుట 250 మందిమావోయిస్టులు లొంగిపోయారు
- మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే జన జీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం
- ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా మా పోలీస్ శాఖ సహకారం అందిస్తుంది
- కరెగుట్ట ఆపరేషన్ లో తెలంగాణ ప్రమేయం లేదు
- కూంబింగ్ లో ఛత్తీస్ గఢ్, కేంద్ర పారా మిలటరీ బలగాలు
- తెలంగాణ మల్టీ జోన్ 1 ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి
- ఐజీ ఎదుట లొంగిపోయిన 14 మంది మావోయిస్టులు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: భారత దేశంలోనే అత్యుత్తమ సరెండర్ పాలసీని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలంగాణ మల్టీ జోన్ 1 ఐజీ పిజిపి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఐజిపి చంద్ర శేఖర్ రెడ్డి ఎదుట 14 మంది మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ కమిషనరేట్ పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగి పోవడం కోసం మిగతా 2లో..

## ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభాస్థలిని సందర్శించిన సీపీ



2 లో



5 లో

## సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మకం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం

సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి

### జాబ్ మేళా విజయవంతానికి

## సమిష్టి కృషి చేయాలి

7 లో

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అధికారులతో సన్నాహక సమావేశం



# మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం




మొదటి పేజీ తరువాయి..

జిల్లాల వారీగా నిర్వహి స్తున్నటువంటి పోరు కన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి , ఆపరేషన్ చేయూత వంటి అనేక అదివాసీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా లొంగిపోయినటువంటి నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సుదపాయల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలి పెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పని చేయుచున్న 14 మంది నివేషిత సిపిఐ మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలిపారు.

## ఛత్తీస్ గడ్, ఒరిస్సా రాష్ట్రాలలో పలు విధ్వంసకర సంఘటనలో

లొంగిపోయిన మావోయిస్టలు ఛత్తీస్ గడ్, ఒరిస్సా రాష్ట్రాలలో పలు విధ్వంసకర సంఘటనలలో, పోలీసుల పై దాడి చేసిన ఘటనలలో, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల నెపంత హత్య చేసిన పలు సంఘటనలో పాల్గొనట్టు ఐజిపి తెలిపారు. ఏఓబిఎస్ జెడ్ సి డివిజనల్ కమిటీలో పని చేసిన గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమిటీకి సభ్యుడు మడవి అంద అలియాస్ రాజేష్, కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం లో పని చేసిన ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి , వివిధ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీలలో పని చేసినటువంటి పార్టీ సభ్యులు అయిన మరకం హిడుమే , మడకం జోగి అలియాస్ కోవాసి జోగి, పోడియం భూమిక అలియాస్ సోడి కోసి అలియాస్ వెన్నల, సోడి బుద్రి అలియాస్ బద్రి, మడవి పూజే , హేమ్లా సోను, సోడి రమేష్ అలియాస్ భీమా, మిలిషియా సభ్యులుగా పని చేసిన అట్టం బుద్ర, కోవాసి ఇదుమ , కోర్సాలాలు, హేమ్లా సుక్కు అలియాస్ అర్జున్ , కోర్సా సుక్కు లు అగ్ర నాయకుల ఆదేశాల మేరకు ఛత్తీస్ గఢ్ , ఒరిస్సా రాష్ట్రాలలో అనేక పలు విధ్వంసకర సంఘటనలలో , పోలీసుల పై దాడి చేసిన ఘటనలలో , అమాయక ప్రజలను ఇన్స్ ఫార్మర్ల నెపంతో హత్య చేసిన పలు సంఘటనలలో పాల్గొనట్లు తెలిపారు.

## ఇప్పటి వరకు 250 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోగా...

జనవరి 2025 నుండి నేటి వరకు వివిధ స్థాయిలలో పని చేస్తున్న 12 మంది మావో యిస్టులను అరెస్ట చేయడం , రాష్ట్ర కమిటీ సభ్యురాలితో పాటు మొత్తం 250 మంది మావో యిస్టులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి, జనస్రవంతి లో కలవడం జరిగిందన్నారు. 2024 నుండి నేటి వరకు వివిధ సందర్భాలలో జరిగిన ఎదురు కాల్పులలో 18 మంది సాయుధ మావోయిస్టులు వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు చనిపోయినట్లు తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న నాయకత్వం స్థాయిలోని మావోయిస్టు క్యాడర్ లలో చాలా మంది వృద్దాప్య , అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తుం దన్నారు. మావోయిస్టులు జన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతులు, మాధ్యమాల ద్వాఆ అజ్ఞాతంలో ఉన్న మావోయి స్టులకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయట కి వచ్చి జన జీవన స్రవంతి లో కలవడానికి ముందుకు వస్తే వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికి వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతి లో కలవడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడంతో పాటు గా సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్ని తెలంగాణ పోలీస్ శాఖ కల్పిస్తుందని తెలిపారు.




# తెలంగాణ ప్రజల సేవే బిఆర్ఎస్ లక్ష్యం



మొదటి పేజీ తరువాయి..

మిగిలిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులు గోసపడుతున్నారని, రైతు డిక్లరేషన్ పేరుతో ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. కెసిఆర్ పాలనలో పచ్చగా ఉన్న పంట పొలాలు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు మహిళ వాలంటీర్లను సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనాల పార్కింగ్ కు ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. గులాబీ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజానీకం లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, తక్కలపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, గురుకులాల సంస్థ మాజీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభాస్థలిని సందర్శించిన సీపీ



ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రాన్ని సందర్శించారు. బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఈనెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభ ప్రాంగణంతో పాటు, సభాస్థలి, పార్కింగ్ స్థలాలు, సభకు చేరుకునే రోడ్డు మ్యాప్ లను గూర్చి బి ఆర్ ఎస్ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. బారీ గేట్ల ఏర్పాటు, సభ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పోలీస్ బందోబస్తు అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ తిరుమల్, సీఐ రమేష్, ఎస్ఐ లు ప్రవీణ్ కుమార్, సాయిబాబు ఉన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలుస్తుంది




హనుమకొండ, ఏప్రిల్ 21: బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలుస్తుందని జాగృతి అధ్యక్షురాలు , ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి రూపొందించిన ఎగిసెర బలే ఎగిసెర సారే రావాలంటూ ఓరుగల్లు పిలిచెర అనే పాటను , రిటైర్డ్ ఎమ్మార్వో మహమ్మద్ సిరాజుద్దీన్ రచించిన పాట ను జాగృతి అధ్య క్షురాలు , ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రొఫెసర్ జయశంకర్ ప్రస్తావన లేకుండా తెలంగాణ ఉండదని తెలిపారు. ఓరుగల్లు గడ్డ మీద నుండి ఆ మహానీయుడిని తలుచుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. వారు తెలంగాణ భావజాలాన్ని బతికించి అందిస్తే ఆయన ఉద్యమ స్ఫూర్తి ని కేసీఆర్ కొనసాగించి రాష్ట్రాన్ని తెచ్చారని తెలిపారు. 14 ఏళ్ల పోరాటంలో 10 ఏళ్ల పాలనలో మన తెలంగాణ ఆత్మ గౌరవాన్ని విలసిల్ల చేసి రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా నిలబె ట్టారని పేర్కొన్నారు. అలాంటి ఉద్యమ పార్టీ రజతోత్సవ సభ ఘనంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సభ బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. సభను విజ యవంతం చేయడం కోసం సోదరుడు రాకేష్ రెడ్డి ముందుపడి ఇంతటి మంచి పాటను గొప్పగా పాటను రూపొందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పాట తెలంగాణ ప్రజల ప్రాణమన్నారు. వందల ప్రసంగాల సారాన్ని ఒక్క పాట చెప్పుతుందని తెలిపారు. లక్షలాది మందిని సన్మార్గంలో నడిపిస్తుందని చెప్పారు. అనంతరం పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు, కళాభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

### తహసీల్దార్ కె రవి కుమార్

### ఈ నెల 26 న కొయ్యూరు రైతు వేదికలో అవగాహన




మల్హార్, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హారావు మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో ఈనెల 26 న ఉదయం 10 గంటలకు భూభారతి చట్టం పై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తహసీల్దార్ కె రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి స్థానం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త రెవెన్యూ చట్టం భూభారతి ఆర్వోఆర్ 2025 చట్టంపై పూర్తి స్థాయిలో కల్పించే అవగాహన సదస్సులో రైతులు, ప్రజలు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లుగా తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు మరియు రైతు సంఘాలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ పిలుపునిచ్చారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం రూరల్, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు పరశురాం పల్లి గ్రామానికి చెందిన ఉడుత లక్ష్మి, తిరుపతి దంపతులు లక్ష్మి తండ్రి నగరంపల్లి గ్రామానికి చెందిన గౌర్రె లింగయ్య జ్ఞాపకార్థం ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన లక్ష్మి, తిరుపతి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



మల్హార్, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య : మల్హారావు మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గాదంపల్లి గ్రామానికి చెందిన గాదం కమలమ్మ ఇటీవల మృతి చెందగ కమలమ్మ కుటుంబ సభ్యులను గురువారం తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య పరమార్శించి ఓదార్చారు. కమలమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతిని తెలిపుతు మృతురాలి కుమారులు శ్రీనివాస్, బాలయ్య లకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడ్వాల మహేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### దేశ రాజు పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



కమలాపూర్, ఏప్రిల్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న పలువురు లబ్ధిదారులను నిర్మాణ వివరాలను, ఇప్పటివరకు అయిన వ్యయం, పేమెంట్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణానికి సంబంధించి దశల వారీగా బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఇల్లును మంచిగా నిర్మించుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ ను వినియోగించుకోవాలన్నారు. వర్షాకాలం నాటికి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా స్థిర నివాసం ఏర్పడు తున్నందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోకమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ రాణి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఎంపీడీవో గుండె బాబు, తదితరులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.





# ఎల్కతుర్తి జంక్షన్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

### కుడా చైర్మన్, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### ఎల్కతుర్తి జంక్షన్ పనుల పురోగతి పరిశీలన

### మూడు జిల్లా లకు తలమానికం గా నిలువనున్న జంక్షన్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య: ఎల్కతుర్తి జంక్షన్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కుడా చైర్మన్, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే కుడా అధికారులను ఆదేశించారు. ఎల్కతుర్తి బస్ స్టాండ్ సమీపం లో ప్రధాన కూడలిని వైస్ చైర్మన్ గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించి జంక్షన్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని వేగవంతంగా పూర్తి చేయడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ వరంగల్, సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు ఈ కూడలి తలామానికంగా నిలిచేలా పెద్ద విస్తీర్ణంలో జంక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే 80 శాతం సివిల్ పనులైన మిగిలిన ఐలాండ్, సెంట్రల్ మీడియన్ పూర్తి కావడం జరిగిందని, మిగిలిన గ్రీనరీ పనుల ను వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు





## భూ భారతి చట్టం రైతులకు అమ్మలాంటిది

**రైతు సమస్యల పరిష్కారం కోసమే కొత్త చట్టం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి రూరల్ (టేకుమట్ల) ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:భూ భారతి చట్టం రైతులకు అమ్మలాంటిదని రైతు సమస్యల పరిష్కారం కోసమే కొత్త చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారుగురువారం టేకుమట్ల మండలంలోని అమ్మా ఫంక్షన్ హాలులో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తల్లిదండ్రులు తరువాత భూ మాతను నమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు.అలాం టి భూములకు ప్రజలకు హక్కులు లేక ధరణిలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. దరణిలో జరిగిన పొరపాట్లను పరిష్కరించే అధికారం అధికారులకు లేకపోవడం వల్ల సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని అందు వల్ల నానా అవస్థలు పడుతూ కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ధరణి స్థానంలో నూతన చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం నిపుణులతో కమిటీని వేసి అన్ని రాష్ట్రాల్లో పరిశీలించి రైతులకు సులువైన చట్టాన్ని అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. పట్టాలు రావడం వల్ల రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రవి, తహసీల్దార్ హేమ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీదేవి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**జిల్లాలో జూన్ మొదటి వారం వరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ**

**గోదాం లోని బియ్యం నిల్వలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య**

కమలాపూర్ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జూన్ మొదటి వారం వరకు నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో డిఆర్డిఏ ఐకెపి ద్వారా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, ఎంత ధాన్యం కొనుగోలు చేశారు అనే వివరాలతో పాటు ధాన్యపు సంచులు, టార్పాలిన్ కవర్లు, రికార్డుల నిర్వహణ, ధాన్యం అమ్మిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం, మిల్లులకు ధాన్యం తరలింపు, తదితర వివరాలను అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. మాయిశ్చరైజర్ మిషన్ ద్వారా తేమ శాతాన్ని చూస్తున్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. కమలాపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు రెండువేల





క్వింటాల సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా ఇందులో 110 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగుతుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 37 మిల్లులకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం ద్వారా వాతావరణ పరిస్థితులను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సమాచారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సీజన్ మాదిరిగానే సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా బోనస్ ను అందజేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ జూన్ మొదటి వారం వరకు కొనసాగే దృష్ట్యా వీటన్నింటిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన అనంతరం మార్కెట్ యార్డు లోని గోదాముల్లో బియ్యం నిల్వలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఝాన్సీ రాణి, వైస్ ఛైర్మన్ ఐలయ్య, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు లో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం

**రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు**

**భూ సమస్యల పరిష్కారానికి ‘భూ భారతి**

**సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**



డోర్నకల్ ఏప్రిల్ 24,మేజర్ న్యూస్ (సూర్య): సంక్షేమ పథకాల అమలు లో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకర్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,మాట్లాడుతూరైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్ధిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత





న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు, రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు, రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్చాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైందని అన్నారు. గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించిందని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మచారిమాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి




**కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ , ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ సూర్య: యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 184 కొనుగోలు కేంద్రాలకు గాను 179 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 22 వేల 624 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం విడి విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, డిసిఎస్ఓ కిష్టయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సంబంధిత శాఖ అధికారులు, రైస్ మిల్లర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మకం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం**

**సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి**

**సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో**

**భోజనం చేసిన ఎమ్మెల్యే కడియం, జిల్లా కలెక్టర్**

**సాంప్రదాయ దుస్తులలో ఆత్మీయంగా స్వాగతం పలికిన తండా వాసులు**

**ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, కలెక్టర్**



జఫర్ గడ్, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య: దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని రేగడి తండాలో సన్న బియ్యం లబ్దిదారు భూక్య కిషన్ నాయక్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వారి కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. అనంతరం ఏబీ తండాలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ గారితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని, వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అందుకే గ్రామంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్దిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. 500 నుండి 550అడుగుల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని, ఇంటి విస్తీర్ణం ఎక్కువగా ఉంటే బిల్లు మంజూరు కావడంలో ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. కావున అధికారులు సూచించిన కొలతలలో ఇంటి నిర్మాణం చేసుకోవాలని పేర్కొన్నారు. ఒక పక్క రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు



ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్గ తీగల కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఆర్డివో డి ఎస్ వెంకన్న, తహసీల్దార్ శంకరయ్య, ఎంపిడివో సుమన్, డిప్యూటీ తాసిల్దార్ అనిల్ బాబు, నియోజకవర్గ నాయకులు బానోత్ రాజేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, కుల మోహన్రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులను గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అభినందనలు తెలిపారు. హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వడ్డేపల్లి లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ధర్మసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించగా జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ వారిని అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రానున్న రోజుల్లోనూ ఇదే.విధంగా రాష్ట్ర స్థాయి ఫలితాల్లో జిల్లా పేరును ముందు నిలపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువా రం సరస్వతి పుష్కర పనుల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కర పనులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పనులు పర్యవేక్షణకు ఒక్కో జిల్లా అధికారికి పర్యవేక్షణ అధికారులుగా నియమించామని, ప్రతి రోజు పనులు పర్యవేక్షణ చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ రహిత పుష్కరాలు చేయడం మన లక్ష్యమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అవగాహనకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణకు ఇన్సినినేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు పండుగలా తరలి రావాలి

### పోస్టర్ ఆవిష్కరణ

### ములుగు నియోజకవర్గ ఇంచార్జ్

### మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ బడే నాగజ్యోతి



తాడ్వాయి ఏప్రిల్ 24మేజర్ న్యూస్ సూర్య : రాజతోత్సవ సభకు పండగల తరలిరావాలని ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.గురువారం మండల కేంద్రంలోబి.ఆర్.యస్ పార్టీ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లా లోని ఎల్కాతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండలంలోని ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి గ్రామకమిటి ఆధ్వర్యంలో గ్రామంలో గులాబీ జెండా ఎగరవేసి పండుగలా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య,ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్,మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు రేగా నర్సయ్య,కోర్నిబెల్లి శివయ్య, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహనరావు,మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి,పత్తి గోపాల్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, గ్రామకమిటి అధ్యక్షులు, కోర్నిబెల్లి శివయ్య,తుమ్మల రాజేందర్,గజ్జెల మహేష్ సీనియర్ నాయకులు ఎండీ రఫిక్,వట్టం శోభన్,అర్రెమ్ కృష్ణ,యూత్ నాయకులు లంజపెల్లి వెంకటేష్, తడక సాయి,గజ్జెల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ప్రారంభించిన డిపిఓ



రాయపర్తి, ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రా న్ని జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన,గ్రామ ప్రత్యేక అధికారి తహసీల్దార్ ములకనూరి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్, ఎంపిఓ కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఉస్మాన్, అయిత రాజు తదితరులు పాల్గొన్నారు.

# లింగనిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### ప్రైవేటు ఆస్పత్రుల్లో నిబంధనలు పాటించాలి

### డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు



ములుగు రూరల్, ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రైవేటు ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలను పాటించాలని, ఆస్పత్రిలో ధరల పట్టికలు, సేవలందించే వైద్యుల పేర్లను డిస్ప్లే చేయాలని జిల్లా వైద్యాధికార డాక్టర్ ఎన్.గోపాల్ రావు సూచించారు. గురువారం ములుగులో ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ.. ఆస్పత్రులలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ ఉండాలని, లేనట్లయితే ఎస్టాబ్లిష్ యాక్ట్ 2010 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటించని వారికి



రూ.10వేల నుంచి రూ.5లక్షల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పీసీపీఎన్డీటీ యాక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయకూడదని, ఎవరైనా చేస్తే యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ నెల ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ లో చేసిన వైద్యసేవలను, హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో 5వతేదీ లోపల నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్వో స్వరూపా రాణి ప్రైవేటు యాజమాన్యాలకు హెచంఎంఏఎస్ పోర్టల్ గురించి శిక్షణ ఇచ్చారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసినప్పుడు పాజిటీవ్ కేసులు నిర్ధారణ అయితే జిల్లా కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీకాంత్, రణధీర్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ, సంపత్ రావు, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, డిఈఓ నిఖిల్, ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యం పాల్గొన్నారు.

# సర్వీస్ వైర్లను దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

### యువతసన్మార్గాన్ని వాడి వృద్ధిలోకిరావాలి

### ఎస్ఐ రమేష్ బాబు




నెల్లికుదురుఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య): యువత వృద్ధిలోకి రావాలంటే సన్మార్గాన్ని ఎంచుకోవాలని ఎస్సై రమేష్ బాబుఅన్నారు. గురువారంమండల కేంద్రంలో నిక్రాస్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి దొంగిలించిన వైర్లతో పారి పోతున్నవ్యక్తిని ఒసేయ్ రమేష్ బాబుపట్టుకున్నారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూబ్రాహ్మణ కొత్తపెల్లి ఆకేరు వాగు వెంబడిఉన్న రైతుల మోటార్లకుఉన్నసర్వీస్ వైర్లనునెల్లికుదురుకు చెందినతాటి ప్రసాద్ (19) అనే వ్యక్తి దొంగిలించాడని అన్నారు.అతని వద్ద సుమారు 500 మీటర్ల



వైరుస్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్టుఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలోపోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కోటగుళ్ల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

### రాబోయే రోజుల్లో ఆలయం మరింత అభివృద్ధి

### దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత

### కోటగుళ్లలో ప్రత్యేక పూజలు

గణపురం రూరల్,ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య : కోటగుళ్ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత అన్నారు. గురువారం ఆమె సిబ్బందితో కలిసి కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు



వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ విషయమై కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే



రోజుల్లో 43 సెక్షన్ కింద కోట గుళ్ళు దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆలయం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఆలయ నిర్వహణ పూర్తిగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని ఇందులో తమకు ఎలాంటి ప్రమేయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ అర్చక సంఘం రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, డిడిఎన్ అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహదేవ్,జిల్లా కోశాధికారి సాంబశివుడు,




అర్చకులు గురు మూర్తి, చంద్రశేఖర్, రాజు, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు, మామిండ్ల మల్లికార్జున గౌడ్, సభ్యులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, రౌతు కిషోర్, గొర్రె ఎల్లయ్య యాదవ్ చిలువేరు ఉదయాకర్, కొయ్యల గౌతమ్ గౌడ్, సామర్ల నాగరాజు, కొయ్యల రమేష్, , తోట నవీన్, బాలాజీ నవీన్, పెద్ది ప్రశాంత్,ఆరెల్లి ఓంకార్, శంకర్ అంజి, పుప్పాల దీపక్, ఆనంద వర్ధన్, నల్లగొండ రాజు , గణేష్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా విజయవంతానికి సమిష్టి కృషి చేయాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో సన్నాహక సమావేశం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:ఈ నెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళా ను విజయవంతం చేయాలని కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు గురువారం ఏర్పాట్ల పై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టిఓ, సింగరేణి, జెన్ కో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని,వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఆన్ లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని వారిని సన్మార్గంలో నడిపంచాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్ కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. 87 కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ మేళా విజయవంతానికి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కన్వీనర్ గా ఉంటారన్నారు. మనందరం సమష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ జాబ్ మేళాను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర రెడ్డి, జెన్ కో సీఈ శ్రీ ప్రకాశ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పరిశ్రమల జిఎం సిద్దార్థ, క్రీడల అధికారి రఘు,ఆర్టిఓ సంధాని, డీఈవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్ల బండ్ల ర్యాలీకి స్వాగతం పలికిన ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి,ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య):ఈ నెల 27 న ఎల్క తుర్తీ లో బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు సూర్యపేట నుండి ఎడ్ల బండ్ల తో ర్యాలీ గా బయలు దేరిన రైతులకు గురువారం మండలంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వాగతం పలికి,ఎడ్ల బండి నడిపి కేసీఆర్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లెతకుల రంగా రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాౌచందర్,ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి,చందు రాము యాదవ్,సంకినే ని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బనీ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్

**మొదటిసారి రొమ్ము క్యాన్సర్ కు సర్జరీ**

**ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్**

**పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే కలెక్టర్ లకు**

**కృతజ్ఞతలు తెలిపిన వైద్య బృందం**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: జిల్లా ప్రధాన ఆస్పత్రిలో వైద్య బృందం గురువారం అరుదైన ఆపరేషన్ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందం రొమ్ము క్యాన్సర్ కు విజయవంతంగా సర్జరీ పూర్తి చేశారు. మొట్టమొదటిసారి భూపాలపల్లి జిల్లాలోనే ఇలాంటి ఆపరేషన్ చేయడం జరిగిందని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. సుభాష్ కాలనీకి చెందిన అల్లూరి రాధ (60) కు ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ పథకం కింద పరికరాలు అందించినందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లకు సూపరింటెండెంట్ నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రొమ్ము క్యాన్సర్లతో పదిపడేవారు ఆసుపత్రిలో సంప్రదిస్తే వారికి ఆపరేషన్ చేస్తామని నవీన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వైద్య బృందాన్ని అభినందించారు. ఆపరేషన్ లో జనరల్ సర్జన్ ప్రొఫెసర్, హెచ్ఓడి డాక్టర్ రఘు,, అనస్థీషియా ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సర్జన్ అసిస్టెంట్ డాక్టర్లు శ్రీకాంత్, కీర్తి స్వరూప్,అక్షిత శ్రీవాణి,దివ్య, ఓటి అసిస్టెంట్ బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయితీల తోనే దేశ ప్రగతి సాధ్యం



రాయపర్తి, ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య): గ్రామ పంచాయితీల తోనే దేశ ప్రగతి సాధ్యం అని జిల్లా పంచాయితీ అధికారిని కటకం కల్పన అన్నారు.గురువారం మండలంలో కొండూరు గ్రామంలో జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24 న పంచాయితీ రాజ్ దినోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. దేశ ప్రగతిని పెంపొందించేందుకు ప్రతి గ్రామ పంచాయితీ కూడా కి పాత్ర పోషిస్తుందని అన్నారు.గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకు పెద్దపీట వేస్తాయని అన్నారు.ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటానికి గ్రామ పంచాయితీ,గ్రామ పంచాయితీ సిబ్బంధి చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఇంటింటికీ మరుగు దొడ్డి నిర్మాణం చేయాలని,చెత్త చెదారాన్ని విచ్చలవిడిగా వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వృధా నీటిని వర్షపు నీటిని ప్రతి ఇంటిలో నీటి గుంతలు తీసి భూగర్భ జలాలు పెంచే విధంగా చూడాలని ప్రజలను కోరారు.గ్రామంలో పరిశుభ్రత వైపు ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని కోరారు. అనంతరం ఉపాధి పనులను పర్యవేక్షించి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి కూచన ప్రకాష్ ,పంచాయితీ కార్యదర్శి నిమ్మల రాజు,సీనియర్ నాయకులు రాంరెడ్డి,మాజి సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, పంతంగి యాకయ్య,రాయిని యాకయ్య,యూత్ నాయకులు సురేష్,ప్రశాంత్ రాంబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గుణపం గుచ్చు కొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న లేగ దూడ

**వైద్యం అందించి కాపాడిన వెటర్నరీ డాక్టర్ శృతి**



రాయపర్తి, ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్ సూర్య): మండలం లోని కాట్రపల్లి గ్రామంలో గిరుక రామయ్య అనే రైతుకు చెందిన లేగ దూడ గురువారం మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు గుణపం కడుపు లో గుచ్చుకొని ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళింది. ఇది గమనించిన రైతులు మండల పశు వైద్యాధికారిని డాక్టర్ శృతి కి సమాచారం అందించారు విషయం తెలుసుకున్న డాక్టర్ శృతి తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గుణపం గుచ్చుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న లేగ దూడకు అరుదైన శస్త్ర చికిత్స చేసి గుణపం ను బయటకు తీసి లేగ దూడకు మెరుగైన వైద్యం అందించి కాపాడింది. లేగ దూడ ను కాపాడిన వెటర్నరీ డాక్టర్ శృతి తన,సిబ్బంది కి రైతు రామయ్య,గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

కమలాపూర్, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హను మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో భూభారతి చట్టం -రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలన్నారు. అవగాహన సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు చట్టంలోని అంశాలను తెలియజేయాలన్నారు. చాలా వరకు పొజిషన్, విస్తీర్ణం, ఇలాంటి భూ సమస్యలను పరిష్కరించుకునేం దుకు సర్వే స్కెచ్ అంశం కొత్త చట్టంలో ఉందన్నారు. భూ సమస్యలు, రికార్డుల్లో తప్పులను తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల్లో సవరించుకునే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పించిందన్నారు. సాదా బైనామా దరఖాస్తులపై ఆర్డీఓ విచారించి, పంచనామా చేసిన అనంతరం పట్టాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. విరాసత్ అనేది 30 రోజుల్లో తహసిల్దార్ చేయాలని చట్టంలో ఉందన్నారు. భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్ ఇచ్చిన ఆర్డర్ పై ఆర్డీవో, కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిల్లో తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. పది రోజుల్లో ప్రారంభం కానున్న భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను విచారించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సదస్సులో ముందుగా



భూభారతి చట్టానికి సంబంధించిన మార్గ దర్శకాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. చట్టంలోని మార్గ దర్శకాలను ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన కరపత్రాలను రైతులు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా తమ భూ సమస్యలను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు కలెక్టర్,అధికారుల దృష్టికి తీసుక వచ్చారు. కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ , తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, పీఏ సీఎస్ ఛైర్మన్ సంపత్ రావు, పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.







## గురుకుల విద్యార్థినులను అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లు



జనగామ, అర్బన్ ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన కొడకండ్ల టీజీఆర్ఎస్ జేసీ విద్యార్థినులను గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించారు. భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి విజయానికి తోడ్పాటునందించిన కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్, అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ ఫలితాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులను, కళాశాల ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ అభినందించి, ప్రవేశ పరీక్షల్లో విద్యార్థినులకు కావాల్సిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

బచ్చన్నపేట, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు పటిష్ట రక్షణ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని రైతు వేదికలో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశం ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని





తెలిపారు. భూ భారతి ద్వారా రైతుల భూములను సర్వే చేయించి, హద్దులు నిర్ణయించి, మ్యాప్ తో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు. దీని ద్వారా భూములు కబ్జా చేసేందుకు అవకాశం ఉండద న్నారు. భూముల వివరాలన్నింటిని ఆన్లైన్లో చూసుకోవచ్చని, గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే వాటి పరిష్కారం ఆర్డీఓ, తహసీల్దార్ ల చేతుల్లో ఉండేది కాదని, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని చెప్పారు. కానీ ఇప్పుడు ఈ భూ భారతి చట్టంతో దాదాపు 90 శాతం సమస్యలు తహసీల్దార్ వద్ద పరిష్కారమవుతాయని, లేదంటే ఆర్డీవోకు, కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అంతకు ముందు భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే



ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అదే విధంగా సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి, నివృత్తి చేశారు. అనంతరం స్థానిక మండల కేంద్ర పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, కేంద్ర నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని, ఆ వివరాలను వెంటనే ఓపీఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. అలాగే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరాం, డీఏఓ రామారావు నాయక్, తహసీల్దార్ ప్రకాష్ రావు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, కేంద్ర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు

## 28న "భూభారతి" పై అవగాహన సదస్సు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "భూభారతి" చట్టం 2025 పై రెవిన్యూ అధికారులతో రైతులకు అవగాహన కల్పిస్తోంది. అందులో భాగంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని శ్రీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఉదయం 9 గంటలకు "భూభారతి" చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. ఈ సదస్సుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ కూడా హాజరవుతున్నారని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు

## .పాహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - టీకేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి.



ఆత్మకూరు. ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ (సూర్య): జమ్ము పాహల్గం లో తీవ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద దుశ్చర్య ను తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. మంగళవారం జమ్ము కాశ్మీర్ పాహల్గాం లో భారత పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన హత్యాకాండ అమానుషం, పిరికి పంద చర్య, క్షమించరాని క్రూరమైన చర్య అని తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ దాడిలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతటి దాడికి ఒడిగట్టిన ఉగ్రమూఖలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

### పి ఏ సి ఎస్ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి.



కురవి ఏప్రిల్ 24,మేజర్ న్యూస్ (సూర్య):రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గుండ్రాతి మడుగు పి ఏ సి ఎస్ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం స్టేషన్ గుండ్రాతి మడుగు గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమం లో నియోజక వర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్ గౌడ్, సొసైటి వైస్ చైర్మన్ జమలాపురం దీపక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ నగేష్, కృష్ణ చిర్రా సంజీవ , బాణోత్ అభినాష్,తదితరులు పాల్గొన్నారు.

# దత్త భక్తులు,దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





### చలివేంద్రమును ప్రారంభించిన ఎస్ఐ లు మురళీధర్ రాజ్, కరుణాకర్...

కేసముద్రం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ (సూర్య):అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కేసముద్రం(స్టేషన్ ) పట్టణం లో దత్త భక్తులు, శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం ఎస్ఐ లు మురళీధర్ రాజ్, కరుణాకర్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి ముందుకు వచ్చిన దత్త భక్తులు,శ్రీ దత్త హ్యూమన్ సర్వీస్ వాలంటీర్స్ ను అభినందించారు. సమాజంలో ప్రతి వ్యక్తి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని వారు పేర్కొన్నారు.అనంతరం దత్త భక్తులు,శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు మాట్లాడుతూ.. శ్రీ స్వామీజీ ఆజ్ఞ మేరకు ఈ వేసవి కాలంలో పశుపక్ష్యాదులు, మానవులకు త్రాగునీరు అందజేసి దాహార్తిని తీర్చనున్నట్లు తెలిపారు. ప్రతి దత్త భక్తుడు తమ ఇంటి ముందు నీటి కుండలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మదూరి లింగమూర్తి, బిజ్జాల ప్రభాకర్,చెల్లమల్ల శ్రీనివాస్, లేగల విజయ భాస్కర్ రెడ్డి, ఉప్పుల వంశీ కుమార్,గుగులోతు విజయ్, బోల్లోజు వీరన్న, శీలం శ్రీనివాస్, కన్న వేణు, సోమేశ్వర్, నమన్ దత్త, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ బలోపేతం కోసమే గ్రామ శాఖల కమిటీలు



### గ్రామ కార్యదర్శిగా పెద్ది యాదగిరి గౌడ్ సహాయ కార్యదర్శిగా మామిడాల ప్రశాంత్

దేవరుప్పుల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ, ముఖ్య కార్యకర్తల సమావేశం బెజగం ఎల్లయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య హాజరై సీపీఐ కడవెండి గ్రామ శాఖను ప్రకటించారు. గ్రామ కార్యదర్శిగా పెద్ది యాదగిరి గౌడ్, సహాయ కార్యదర్శిగా మామిడాల ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసమే మండలంలో గ్రామ శాఖ కమిటీలు, మహాసభలు జరుగుతున్నాయని పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. ఎన్నో పోరాటాలకు గుర్తుగా ఎర్ర జెండా నిలిచిందన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రజా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారం పెంచి, ఎన్నికలలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. దేవరుప్పుల మండల పరిధిలో ఉన్న వాగులో నుండి ఇసుకను తోడడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, పంట పొలాలకు సాగునీరు అందక ఎండిపోయాయని ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, పీడిత శ్రామిక ప్రజల కోసం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల సోమనారాయణ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ సుజిత్ కాశబోయిన బిక్షపతి రుద్రోజు ఉప్పలయ్య బిక్షపతి మేడబోయిన సోమయ్య యాదగిరి విజయ్ అబ్రోస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పహాల్ గాం ఘటన పిరికిపంద చర్య



### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య : జమ్మూ కాశ్మీర్ లోని పహాల్ గాం పై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అభివర్ణించారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి దాడికి నిరసనగా గురువారం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని దెబ్బతీయలేరని అన్నారు. ఉగ్రవాదం పై కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కోరారు. భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన సమయం ఇది అని అన్నారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి,చిందం రవి,దుబాసి కృష్ణమూర్తి,రఫీ,నిమ్మల రమేష్,కొమ్ముల భాస్కర్, మారపల్లి రాజేందర్,రాజు, కట్టయ్య,మస్క కుమార్, జగన్,వీరన్న, రాము,తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ కోచింగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, కొండ్రా నర్సింగరావు





కాజీపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని బాపూజీ నగర్ లోని వైట్ ఫిట్నెస్ స్టూడియోలో నిర్వాహకులు ముప్పిడి వెంకటేష్ ఆధ్వర్యంలో బాక్సింగ్ ట్రైనింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, దక్షిణ మధ్య రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు పాల్గొని బాక్సింగ్ కోచింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ వ్యాయమం చేయడం అవసరమని, ప్రపంచవ్యాప్తంగా బాక్సింగ్ కు మంచి ఆదరణ ఉన్నదని భారత బాక్సింగ్ గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్నదని, బాక్సింగ్ కు చారిత్మాత్మక చరిత్ర ఉందని, ప్రజలకు మంచి ఫిట్నెస్ ను వ్యాయామశాల (జిమ్ము) తో పాటు బాక్సింగ్ కోచింగ్ పెట్టినందుకు ముప్పిడి వెంకటేష్ కి ప్రత్యేక అభినందనలు అని అన్నారు. బాక్సింగ్ కోచ్ మారపల్లి ప్రవీణ్ వివరిస్తూ ఏడు సంవత్సరాల నుండి 23 సంవత్సరాల విద్యార్థిని, విద్యార్థులకు మరియు యువతి, యువకులకు ఏప్రిల్ 25 నుండి మే 15 వరకు ఉదయం ఐదు గంటల 30 నిమిషాల నుండి 6:30 గంటల వరకు బాక్సింగ్ కోచింగ్ ఇవ్వబడును. ఈ సద అవకాశాన్ని వీలైనంతవరకు అందరూ వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ ప్రొప్రేటర్ ముప్పిడి వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు గబ్బెట శ్రీనివాస్, ఎంకే మూర్తి, ముప్పిడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించబోతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ




### ప్రతి గ్రామం నుండి గులాబీ సైన్యం భారీగా తరలాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్

దేవరుప్పుల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ మహాసభకు సంబంధించిన చలో వరంగల్ పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి సభకు హాజరుకానున్నరని వారు పేర్కొన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎగిరేది గులాబీ జెండానే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నిర్విరామంగా పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ మాహాసభ చరిత్ర సృష్టించబోతుందని అన్నారు. చలో వరంగల్ బహిరంగ మాహాసభను దిగ్విజయం చేసేందుకు మండలంలోని ప్రజలు, గులాబీ సైన్యం భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి జోగు ఐలుమల్లు సీనియర్ నాయకులు చిలుపురం సోమయ్య కారుపోతుల భిక్షపతి గోలి ఉప్పల్ రెడ్డి నీలారపు వెంకన్న భాషిపాక అబ్బయ్య కమాల్ తోటకూరి దశరథ రెడ్డిరాజుల అబ్బసాయిలు ఏల పాపయ్య బొందుగుల యాకయ్య ఆలకుంట్ల వెంకన్న జోగు యాదగిరి బి.ఆర్.ఎస్.వి మండల అధ్యక్షులు పందేనబోయిన మధు గ్రామ యూత్ అధ్యక్షులు అంబాల యాకన్న జోగు సుదర్శన్ జోగు మధు ఉప్పుల సామ్రాట్ చింత సురేష్ జోగు కిరణ్ పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నూతన పుష్ప అలంకరణ ఐశ్వర్యను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ టౌన్, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య, నగరంలోని 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన శ్రీవోజు సుమతి మదన చారి ఏకైక పత్రిక ఐశ్వర్య నూతన ఫల పుష్పులాంకరణ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడుప మహేష్ పాల్గొని నిండు నూరేళు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్,ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, ఆర్మూర్ కుమార్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పత్రి రాజేష్ ,పురాణం రవి, సారంగపాణి, సారంగం ,ఇందిరమ్మ మహిళ కమిటీ మెంబర్ అడుప నాగలక్ష్మి, మహిళా కమిటీ అధ్యక్షురాలు ఎస్కే సైజాజి, మారుపాటి ఏలేంద్ర, ఎన్టీఆర్ నగర్ యూత్ అధ్యక్షులు కస్తూరి భరత్, సోషల్ మీడియా పిట్ట సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# -రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం పై ఉద్యమించాలి.

### -బి విజయ సారథి సిపిఐ జిల్లా కార్యదర్శి.

కురవి ఏప్రిల్ 24,మేజర్ న్యూస్ (సూర్య):రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుభారత రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు. గురువారం కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం బి ప్రభేష్ అధ్యక్షతన నిర్వాహించారు.ఈ సందర్బంగా బి విజయ సారథి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగ వ్యవస్థలను చిన్నా భిన్నం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ విచ్చలవిడిగా దాడులు చేస్తూ రాజ్యాంగంలో కల్పించిన అవకాశాలను తుంగలో తొక్కి లౌకిక వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారిన బిజెపి పాలనపై ప్రజాస్వామిక శక్తులు ఏకమై ప్రతిఘటించాలని కోరారు. మే నెలలో శాఖ మండల మహాసభలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ గా నియమితులైన నల్లు సుధాకర్ రెడ్డి ని సి పి ఐ మండల నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు కురవి మరిపెడ డోర్నకల్ దంతాలపల్లి




మండల కార్యదర్శులు కరణం రాజన్న మారగాని బాలకృష్ణ తురక రమేష్ పోలెపాక వెంకన్న నాయకులు బుర్ర సమ్మయ్య బుడమ వెంకన్న దొంతు రా%శీ%మ్మూర్తి, తురక రమేష్ ,నర్సింగం గురవయ్య బసవకొమరయ్య,బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, కన్న వెంకన్న, దూది కట్ల సారయ్య , బొల్లు వెంకన్న చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట మీడియా పాయింట్ కు స్థలం కేటాయించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్



కాజీపేట, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ సూర్య,ఎప్పటినుండో మరుగున పడి ఉన్న కాజీపేట పట్టణ విలేకరుల కోసం సొంత భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. గతంలో ఈ స్థలం గురించి అప్పటి శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ కి ఈ స్థలాన్ని గురించి వివరించడం వారిని ప్రత్యేకించి స్థలాన్ని చూపించినప్పటికీ కూడా కేటాయింపుకు నోచుకోను సందర్భంలో తెలంగాణలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలకే ఎమ్మెల్యే నాయన రాజేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి స్థలం కేటాయింపును సాంక్షన్ చేసుకొని కాజీపేట మీడియా పాయింట్ కి స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ఆర్డర్ కాపీని కాజీపేట తాత్కాలిక మీడియా పాయింట్లు విలేకరులకు అందజేయడం జరిగింది.

# అర్చక ఉద్యోగ జేఏసీ డైరీ ఆవిష్కరణ



భీమదేవరపల్లి, ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ డైరీని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అర్చక ఉద్యోగ ఐకాస చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ గురువారం ఆవిష్కరించారు. ముందుగా వీరభద్ర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్వరలో జరగబోయే సమావేశంలో అర్చకుల పదోన్నతులు, కారుణ్య నియామకాల పై చర్చించనున్నట్లు తెలిపారు. అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇందులో దేవాదాయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్, అర్చకులు వినయ్ శర్మ, శివకుమార్, శరత్చంద్ర, సందీప్, శ్రావణ్, రవి శర్మ ఉన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ ను కలిసిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావును జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారు దిశా నిర్దేశం చేశారు. పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి భవిష్యత్తులో సముచిత స్థానం గౌరవం లభిస్తుందని సూచించినట్లు తెలిపారు.

# దంతాలపల్లి నూతన తహసీల్దార్ గా సునీల్ కుమార్ రెడ్డి



దంతాలపల్లి,ఏప్రిల్ 24 (సూర్య న్యూస్):దంతాలపల్లి మండల నూతన తహసీల్దార్ గా సునీల్ కుమార్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.కురవి మండలంలో తహసీల్దార్ గా పనిచేసిన సునీల్ కుమార్ రెడ్డి బదిలీ పై వచ్చి మండలంలో బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పని చేసిన తహసీల్దార్ చంద్ర రాజేశ్వరరావు గూడూరు బదిలీ అయ్యారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో పక్వాడ కార్యక్రమం



తరిగొప్పుల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య)

పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు తాగించడం వల్ల పిల్లలు రోగనిరోధక శక్తి పెరుగుతుందని సిడిపిఓ రమాదేవి అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలో గురువారం రోజున అంగన్వాడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల రాబోయే రోజుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని దీని ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ 1000 రోజులు అంటే గర్భిణీ నుండి మొదలుకొని పుట్టిన రెండు సంవత్సరాల వరకు ముఖ్యమైన రోజులని ఈ రోజులలో తల్లులు తీసుకునే ఆహారం గురించి వాటి ప్రాముఖ్యత గురించి పిల్లల యొక్క ఎదుగుదల రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని వారు సూచించారు పలువురు అధికారులు మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకొని తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని గర్భం దాల్చిన నుండి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మెడికల్ అధికారులు గర్భిణీ స్త్రీలకు సూచించారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని వాటిలో భాగంగా కూరగాయలు పండ్లు ఆకుకూరలు మొదలగునవి తీసుకోవడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఉంటాయని ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ మిల్లెట్స్ చిరుధాన్యాలు మొలకెత్తిన విత్తనాలు స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయల లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకోవాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల అంగన్వాడి సూపర్వైజర్ రంగమ్మ తహసిల్దార్ మైపాల్ రెడ్డి ఎంపీ ఓ మాలతి మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి మెడికల్ సూపర్వైజర్ వసంత మహిళా శక్తి కోఆర్డినేటర్ శారద అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లులు కిషోర బాలికలు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ పక్షం కార్యక్రమాలు

**- సిడిపివో సత్యవతి**

**- సూపర్వైజర్ సావిత్రి**



దేవరుప్పుల ఏప్రిల్ 24 మేజర్ న్యూ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని దేవరుప్పుల గ్రామ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా గ్రామస్థాయి పోషణ పక్షం, ప్రీ స్కూల్ డే కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపివో సత్యవతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. 3 నుండి 6 సంవత్సరాల వయసు గల పిల్లలు ప్రీ స్కూల్ అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా పిల్లలకు ఆట పాటల ద్వారా విద్య నేర్పడం జరుగుతుందని వారి ఎదుగుదలకు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. అన్నప్రాసన, గ్రాడ్యుయేషన్ డే, సీమంతాలు, పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏఎన్ఎం వసంత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు వ్యాయామం చేయడం ద్వారా సులభతర ప్రసవాలు జరుగుతాయని, వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మేలని, గర్భిణీలు తీసుకోవలసిన ప్రోటీన్స్ విటమిన్స్ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుకర్ కారోబార్ ఎడవెల్లి వెంకటరెడ్డి అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశా వర్కర్లు పిల్లల తల్లులు గర్భిణీలు బాలికలు చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన మహబూబాబాద్ జిల్లా బార్ అషోషియేషన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ (సూర్య): జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా బార్ అషోషియేషన్ అధ్యక్షుడు ఎ.ప్రేమ్ చందర్ ఆద్వర్యంలో విదులను బహిష్కరించారు. ప్రధాన కార్యదర్శి జంగం సిద్దార్థ అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా బార్ అషోషియేషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో కార్యవర్గం మరియు న్యాయవాదులు కాశ్మీర్ పహల్గామ్ మృతులకు సంతాప సూచకముగా రెండు నిమిషాలు మౌనం పాటించారు, అనంతరము మహబూబాబాద్ జిల్లా బార్ అషోషియేషన్ అధ్యక్షుడు ఎ.ప్రేమ్చందర్ మాట్లాడుతూ ఉగ్రవాద చర్యను ఖండిస్తూ ఈరోజు పూర్తి కోర్టు విదులను బహిస్కరిచి, జమ్మూ %డ% కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద పట్ల బార్ అషోషియేషన్,మహబూబాబాద్ జిల్లా తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ చేతుదని అన్నారు మరియు ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.సీనియర్ న్యాయవాది ఎన్ వి చలపతి రావు మాట్లాడుతూ భారతదేశం ఒక జాతిగా ఉన్నతమైన విలువలపై నిలబడి ఉంది. జాతి సమైక్యత, సౌభ్రాతృత్వమే భారతదేశ ఆత్మ. ఉగ్రవాదులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ దేశాన్ని వంచించలేరు. మానవత్వంపై జరిగిన ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము, అని అన్నారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న సుందర కాశ్మీరంలో అభివృద్ధిని జీర్ణించుకోలేని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రముకలు రక్తం దాహంతో అమయక తురిస్తులపై కాల్పులు జరిపి మారణకాండను సృష్టించి జమ్మూ అండ్ కాశ్మీర్ లో స్టోన్ ఫెల్టింగ్ లకు స్వస్తి చెప్పి అభివృద్ధి , ఉపాది వైపు అడుగులు వేస్తూ సమష్టిగా మతాలకు అతితముగా , అభివృద్దే మతంగా జీవిస్తూన్న అమయక ముస్లిం యువతను భదనం చేయటానికి పాక్ ఉగ్రవాదులుఈ దుశార్యకు పాల్పడ్డారని,దేశ వ్యాప్తంగా మాత్రమే కాదు యావత్ ప్రపంచం ఈ దుశ్చర్యని ఖండిస్తోందని అంతేకాదు. ఈ ఘటనపై కశ్మీర్ వాసులు స్పందిస్తూ ముందుగా మేము భారతీయులం.. తర్వాత కాశ్మీరీలం అంటున్నారని గుర్తు చేసారు. న్యాయ వాది ఎస్. డి రహీమ్ పటేల్ మాట్లాడుతూ 2019లో పుల్వామా దాడి తర్వాత జమ్మూ లోయలో జరిగిన అత్యంత కిరాతకమైన దారుణమైన దాడి ఇది. ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఖండిస్తున్నాయి అని ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రష్యా తరహాలో అవసరమైతే ఉద్దంచేసి పాకిస్తాను తిరిగి స్వాదినం చేసుకొని 1947 ఆగస్ట్ 14 కు పూర్వమున్న భారత్ ని పునర్నిర్మిచాలని డిమాండ్ చేసారు. ఈ దారుణమైన ఉగ్రవాద చర్యను ఖండించారు.మరో న్యాయవాది మామిడాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి చౌకబారు చర్యలతో భారత ప్రజస్వామ్య , సార్వబౌమత్వాన్ని దేబతియలేరని , పార్టీలు , సిద్దంతాలు వేరైనా దేశ రక్షణ్ విషయంలో అందరం ఎకమౌతామని అన్నారు , పహల్గామ్ నుంచి మొత్తం కశ్మీర్ ప్రాంతం వరకు ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎన్ వి చలపతి రావు, కొండపల్లి కేశవా రావు ,జే. వెంకటేశ్వర్లు , చిలుకమారి వెంకటేశ్వర్లు, పి రవి కుమార్, డి. వెంకటస్వామి, కొంపెల్లి వెంకటయ్య,డెగ్ల సత్యనారయణ , తుంపిళ్ళ శ్రీనివాస్, పుల్లురు కృష్ణయ్య, గందసిరి ఉప్పలయ్య,జి వై.గిరి,కే.శ్రీనివాస్ ఎన్ .ప్రభాకర్ రెడ్డి, ఉడ్గుల హరికృష్ణ ,బోల్లేదు జ్యోతిబాబు, భుక్య మోహన్ నాయక్,దుదిమెట్ల మహేందర్ , బట్టు కృష్ణ, షేక్ పాష, కొర్ర మున్నా, దర్శనం రామకృష్ణ,కే.సాహిత్య, కే.మౌనిక, మేక శ్రుతి,రాజమణి, జి సునీత, బుర్ర శ్రీనివాస్ గౌడ, కే.జయపాల్ ,. లక్ష్మినర్సింహ రావు వాసం ఆనంద్ కుమార్ , ఉడ్గులు రాజ్ కృష్ణ , బి , మధు,వి. హరిబాబు, ఉమామహేశ్వర్,శ్రీనివాస రావు, కే.లక్ష్మణ్. బి లాలు., జి. యకన్న వీరన్న(వీరు) తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగట్టు రోడ్డుపై కంకర రాళ్లు

### రోడ్డు ప్రమాదాలతో ప్రయాణికులకు అర్ధాంతర అంగవైకల్యం




ఆత్మకూరు, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ (సూర్య):హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారు మేయిన్ రోడ్డుమీద పరకాల భూపాల్ పల్లి హనుమకొండ హైదరాబాద్ ప్రాంతాలను కలిపే రహదారి రోడ్డు కొత్తగట్టు శివార్ రోడ్డు అంతా కంకర రాళ్లతో విచ్చలవిడిగా వెదజల్లబడి ఉంటుంది. ప్రతీ రోజుకు రెండు మూడు రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయి. రాత్రుల యందు రోడ్డు ప్రమాదాలు అధికం అయినా స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటూ ఏమాత్రం పరిశీలించకుండా మామూళ్ళ మత్తులో ఉన్నారు. నిత్యము రద్దీగా ఉండే రోడ్డు క్రషర్ల నుండి అధికలోడులతో వస్తున్నటువంటి లారీల ట్రాక్టర్ల టిప్పర్ల నుండి కంకర రోడ్డుపై పడుతూవుంటే వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందిగా ఏర్పడుచున్నది. ఎన్నో ఆక్సిడెంట్లు జరుగుతున్నవి అయినా మామూళ్ల మత్తులో అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం ప్రయాణికుల పాలిటియమపాశంగా మారినది నిత్యము అనేకమంది భూపాలపల్లి పరకాలలో పనిచేస్తున్నటువంటి అధికారులు అనధికారులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రయాణిస్తూ ఎన్నో అవస్థలు పడుతున్నారు ఇలా సంవత్సరాలుగా ప్రయాణికులు ప్రమాదాలకు గురికావాల్సిందేనా అని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి లారీల లో ట్రాక్టర్ లో టిప్పర్లలో అధికలోడు కంకర నియంత్రించి రోడ్డుమీద కంకర పడకుండా శ్రద్ధ వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తారని ప్రయాణికులు వాహనదారులు కోరుకుంటున్నారు.

## అటెండర్ రమేష్ కుటుంబానికి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం



పాలకుర్తి ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల రమేష్ గత నవంబర్ లో ఆకస్మిక మృతి చెందడం జరిగింది. మండలంలోని మల్లంపల్లి ఆవాస ప్రాంతం కురుమ గూడెం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జి కరుణాదేవి ఫిబ్రవరి నెలలో ఆకస్మిక మృతి చెందారు. విధి నిర్వహణలో ఆకస్మిక మృతి చెందిన తోటి ఉద్యోగులను ఆర్థికంగా ఆదుకొని వారి సేవలను గుర్తు చేస్తూ మండల విద్యాశాఖ అధికారి,మండల ఉపాధ్యాయ సంఘ బాధ్యుల సహకారంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ మరియు మండల విద్యావనుల కేంద్రం సిబ్బంది సహకారంతో ఒక లక్ష 20 వేల రూపాయలను ఇరు కుటుంబాలకు అందించడమైనది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఇమ్మడి అశోక్, వీరమల్ల బాబయ్య, వడ్లకొండ శ్రీనివాస్, దేవగిరి సూర్యప్రకాష్, పోగు వెంకట నరసయ్య, చిదురాల శ్రీనివాస్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది రమేష్, అరుణ సరేష్ ,కిషన్, సాంబయ్య, ఇందిరా మల్లేష్ పాల్గొని మృతుల కుటుంబ సభ్యులకు ఆర్దిక సహాయం అందజేయడం జరిగింది.

## మట్టి అక్రమ తవ్వకదారులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు వినతి పత్రం.



-బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 24.బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా సోలేం వారి కుంట నుండీ అక్రమంగా మట్టితవ్వకాలు నిర్వహిస్తూ కొంతమంది విలేకరుల ముసుగులో మట్టి,ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారు.ఈ అక్రమ వ్యాపారానికి విలేకరుల కార్డు అడ్డుపెట్టుకొని అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా బెదిరిస్తు వారు ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారనీ బయ్యారం మండల బిజెపి నాయకులు నాయిని శ్రీనివాస్ ఆరోపించారు.బుధవారం సోలం వారి కుంటలో రెవిన్యూ,మైనింగ్,ఇరిగేషన్ అధికారుల అనుమతి లేకుండా మట్టి తవ్వాకాలకు ఉపయోగించిన జెసిబి నెంబర్ టిఎస్ 04 ఎఫ్ జీ 9714 నెంబర్ గల వాహనాన్ని దానితో పాటు మట్టి తొలకానికి వినియోగించిన టీఎస్-26-8872 నెంబర్ గల ట్రాక్టర్ ను సీజ్ చేసి మట్టి అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బయ్యారం మండల తహశీల్దార్ బి.విజయకు వినతి పత్రం అందజేశారు.గత సంవత్సరం కూడా ఈ మట్టి మాఫియా దారుల ఆగడాలకు దామర చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన ఆ గుంతల వల్ల జినక గౌతమ్ అనే 10 వ తరగతి చదువుకునే విద్యార్థి పడి మృతి చెందారని గుర్తు చేశారు.ఒక విద్యార్థి మరణానికి కారణమై, మరోవైపు ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టి ప్రజల సొత్తును దోచుకుపోయే ఈ అక్రమ మట్టిదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము,ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు తప్పవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్ దొంగల ముఠా .. జంగా రాఘవరెడ్డి



కాజీపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య) టిఆర్ఎస్ పార్టీ ఎలుకతుర్తి లో ఏర్పాటుచేసిన రజతోత్సవ సభ గురించి ఆయిల్ మరియు సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఇలా స్పందించారు. అయ్యా కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులారా!!ఎందుకు మీ రజతోత్సవాలు. ఎవరిని ఉద్ధారించడానికి? దళితుని ముఖ్యమంత్రిని చేసినందుకా,దళితులకు మూడు ఎకరాలు భూమి ఇచ్చినందుకా,ఋణ మాఫీ చేసినందుకా,కేజి టు పి జి ని అమలు చేసినందుక, దేనికి అయ్యా ఈ సభ. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై విషము కాక్కడానికి తప్పా. మీ దగ్గర.. మీ పార్టీ దగ్గర వున్న సబ్జెక్ట్ ఏంటి... అని జంగా రాఘవరెడ్డి ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ నుండి బిఆర్ఎస్ గా మార్చి రెండు సంవత్సరాలకే రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం కేసీఆర్.. బి. ఆర్. ఎస్ మానసిక దౌర్భాగ్యం ఎలా ఉందొ అర్థం చేసుకోవచ్చు అని. కేసీఆర్ కి నిజంగా నిజాయితీ ఉంటే తెలంగాణ ఉద్యమ సమయం లో మీ కుట్రలకు బలి అయి ప్రాణ త్యాగం చేసిన 1400 వందల అమరుల కుటుంబాలకు, కుటంబానికి 25 లక్షల చొప్పున 27 నాడు జరగబోయే సభ లో నువ్వు అక్రమంగా సంపాదించినా సొమ్ము ని ఇవ్వాలి. 10 లక్షల మందితో సభ ఏర్పాటు చేయబోతున్నాము అని చెప్తున్న బిఆర్ఎస్ నాయకులు వాళ్ళు దోచిన ప్రజల లక్షల కోట్ల సొమ్ముతో జనం ని తరలించాలని కలలు కంటున్నారు.. ఆది కుదరదు అని బండ కేసి కొట్టిన అర్థం కాలేదా అని ప్రశ్నించారు. ఈ సభ కి బిఆర్ఎస్ మీరు దోచిన వేల కోట్ల నుంచి రూ. 500 కోట్లు.. తీస్తున్నారు.. ఆది ప్రజలకు తెలుసు, గత 10 సంవత్సరాలు అధికారం లో ఉండి అక్రమంగా సంపాదించిన సొమ్ము ఖర్చు చేస్తూ ప్రజలను మళ్ళీ మరోకసారి మోసం చేయడానికి సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు బుద్ధి చెప్పాలి. కోవర్ట్ ఆపరేషన్ ఎక్స్పర్ట్ ఊసరవెల్లి దయాకర్ రావు రోజుకో ప్రెస్ మీట్ పెడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పడిపోతుంది అని చిలుక జోష్యం చెప్తున్నాడు. నేను జంగా రాఘవరెడ్డిని చెప్తున్నా దయాకర్ రావు నీ మానవరాలి వయసు ఉన్న అమ్మాయి పై సుమారు 50 వేలా ఓట్ల తో ఓడిపోయినా. ఇంకా సిగ్గు రాలేదు నీకు. నేడు ఇందిరమ్మ రాజ్యం లో మన ప్రజా ప్రభుత్వం చేస్తున్న ఈ సంక్షేమ పథకాలను ఓర్వలేక ఈ బిఆర్ఎస్ దొంగల ముఠా కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తుంది. ఈ నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం తో తమ పార్టీ ఇక తెలంగాణ లో భవిష్యత్తు ఉండదు అని గమనించిన బిఆర్ఎస్ నాయకులు అసహనం తో ప్రజలను గందరగోళనికి గురించేస్తున్నారు. ఇది ప్రజలు, రైతులు, మేధావులు గమనించాలి. అధికారం కోల్పోయిన 16 నెలల కే తాము దోచుకున్న అవినీతి సొమ్ము తో ప్రజలను అయోమయానికి గురి చేయడం వీళ్ల నీచ రాజకీయనికి పరాకాష్ట. గతంలో రైతులు పండించిన పంట కు గిట్టుబాటు ధర మరియు వరికీ బోనస్ అడిగితే రైతులకు బేడీలు వేసిన చరిత్ర ఈ బిఆర్ఎస్ పార్టీ ది. కానీ, నేడు మన ప్రజా ప్రభుత్వం లో వరికీ రూ.500 బోనస్ ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తున్న మన ప్రజా ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం. ధరణి పేరుతో తాము దోచుకున్న 10000 ఎకరాలు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోబోతుంది అని గమనించిన కెసిఆర్ తన పెంపుడు కుక్క ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేత ప్రభుత్వం పడిపోతుంది అని వ్యాఖ్యలు చెప్పించడం వల్ల అసహననికి నిదర్శనం. ప్రజలారా, కార్మిక కర్షకుల్లారా ఈ మీటింగ్ కు వెళ్లకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## స్టేట్ టాపర్ అనుశ్రీ ని అభినందించిన జిల్లా ఎస్పీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో హోంగార్డ్ విధులు నిర్వహిస్తున్న మదాసు తిరుపతి (నెంబర్ 1095 ) కూతురు అనుశ్రీ హన్మకొండ విష్డమ్ జూనియర్ కాలేజ్ నుండి ఎంపీసీ మొదటి సంవత్సరం లో 468 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అనుశ్రీ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,ఆర్.ఐలు భాస్కర్, సోములు, మరియు హోంగార్డ్ యూనియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చింత ఎల్లయ్య-రేణుక దంపతుల ద్వితీయ కుమార్తె స్పందన-ప్రభుదాస్ వివాహం గురువారం కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో నిర్వహించగా ఆ యొక్క వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో వారి వెంట పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత మల్లయ్య,చింత సోమయ్య, తోటకూరి మహేష్,పత్తేపురపు శేఖర్,ఆకుల సంతోష్,కారుపోతుల సురేష్,చింత ఉప్పలయ్య,చింత ప్రవీణ్,చింత కిరణ్,జోగు శోభన్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## మట్టి టిప్పర్ ఢీకొని గేదె మృతి



భీమదేవరపల్లి, ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య):మట్టి టిప్పర్ ఢీకొని గేదె మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కొత్తపల్లి గ్రామానికి చెందిన బొల్లి రాజేందర్ తన గేదెను తీసుకొని వ్యవసాయ బావి నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో కొత్తపల్లి గ్రామ శివారులోని చెరువు కట్ట సమీపంలో ముల్కనూర్ నుండి ఎల్కతుర్తి వైపు అతివేగంతో వెళ్తున్న మట్టి టిప్పర్, గేదెను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మట్టి టిప్పర్ ను ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. గేదె విలువ రూ.60 వేలు ఉంటుందని బాధిత పాడి రైతు బొల్లి రాజేందర్ తెలిపాడు.

## భూభారతి చట్టంపై నేడు రైతులకు అవగాహన సదస్సు..
## సదస్సుకు హాజరుకానున్న ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్..

కేసముద్రం,ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ (సూర్య): భూ భారతి చట్టం 2025 పై మండలంలోని అన్ని గ్రామాల రైతులకు నేడు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కేసముద్రం మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న తెలిపారు. గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ.. కేసముద్రం రైతు వేదికలో నేడు ఉదయం 10.00 గంటలకు నిర్వహించు భూ భారతి అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులకు భూభారతి చట్టం పైన అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.మండలంలోని రైతు సోదరులు సకాలంలో హాజరై సదస్సును సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న కోరారు.

# హసన్‌పర్తిలో మహంకాళీ మాత జీర్ణోదరణ,నూతన ఆలయ నిర్మాణ శంకుస్థాపన





హసన్పర్తి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ (సూర్య).హసన్ పర్తి పట్టణ కేంద్రంలో గల ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జీర్ణోదరణ నూతన ఆలయ నిర్మాణం కొరకు గురువారం శంకుస్థాపన పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పౌరోహితులు దహగం రమేష్ శర్మ గారు మాట్లాడుతూ..వాస్తు కు విరుద్ధంగా ఆలయం ఉండడం మూలంగా గ్రామం యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయ పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని దాతలు ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలు అందించాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమం విజయవంతమైయ్యేటట్టు చూడవలసిన బాధ్యత ప్రజలపై ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా హసన్ పర్తి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని, గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ కార్యక్రమానికి పూనుకున్నట్టు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జన్ను కిషన్ సంయుక్తంగా మాట్లాడుతూ.. చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందిన హసన్ పర్తి అనుకున్నంతగా అభివృద్ధి చెందడం లేదని ప్రజలు ఆవేదనతో ఉన్నారన్నారు. గ్రామ దేవతలను కొలుచుకోవడం వల్ల వాస్తు ప్రకారం దేవాలయం నిర్మాణం, ఉజ్జయిని మహంకాళి, హనుమాన్, శివుడు,కాలభైరవుడు దేవతలను పునర్ ప్రతిష్టాపించుకోవడం వల్ల గ్రామం సుభిక్షంగా ఉంటుందని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతారని తెలియజేస్తూ.. గ్రామ ప్రజల దాతల సహాయ సహకారంతో ఆలయ నిర్మాణానికి పూనుకున్నామని, హసన్ పర్తి బొడ్రాయి పునర్ ప్రతిష్టాపన కూడా నవంబర్ 24,25,26 తేదీలలో నిర్వహించబడుతుందని తెలియజేశారు. పెద్ద మనసుతో ప్రజలందరూ సహకరించి ఆలయ నిర్మాణము,బొడ్రాయి పునర్ ప్రతిష్టాపన విజయవంతానికి కృషి చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు శీలం పృథ్వీరాజ్ యాదవ సంఘం అధ్యక్షుడు మారం సుధాకర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, రజక సంఘం అధ్యక్షులు గోపరాజు ఉదయ్ కుమార్,చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మాటేటి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చకిలం రాజేశ్వరరావు,గాంధీనగర్ అధ్యక్షులు దీకొండ బిక్షపతి తదితర కుల సంఘాల పెద్దలు నాయకులు నగర ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాటిమనిషికి సహాయపడడమే సత్యసాయి మార్గం.



**-శక్తిమేరకు సేవ చేయాలి.ప్రతి ఒక్కరిపై ప్రేమ చూపాలి**
**-శ్రీసత్యసాయిసేవాసమితి కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్**
**-కురవి ప్రశాంతినిలయంలో ఆరాధనమహోత్సవం**

కురవి ఏప్రిల్ 24,మేజర్ న్యూస్ (సూర్య):ఎవరి శక్తి మేరకు వారు సమాజంలోని తమ సాటి మనుష్యులకు సహాయం చేయాలనేదే భగవాన్ శ్రీ సత్యసాయి మార్గమని శ్రీసత్యసాయిసేవాసమితి కురవి శాఖ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం కురవి మండలకేంద్రంలో ఆరాధన మహోత్సవాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. పూజాకార్యక్రమాల అనంతరం నారాయణసేవ లో బాగంగా సత్యసాయిసేవాసమితి బాద్యులు కురవి ఆలయం వద్ద, ధాన్యపుకొనుగోలు కేంద్రం వద్ద పులిహోర ప్రసాదం తోపాటు, పండ్లు, మిఠాయిల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ.. సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.మానవ సేవాకార్యక్రమాలు చేసేవారంటేనే భగవంతునికి ఎంతో ఇష్టమని, మన స్థోమతకు తగినట్లుగా ఆకలితో ఉన్నవారికి రెండు అరటిపండ్లు ఇచ్చిన, చదువుపై ఆసక్తి ఉన్న పేద విద్యార్థికి రెండు పెన్నులు, నాలుగు నోట్ బుక్ లు కొనివ్వగలిగినా జీవితానికి గొప్ప సంతృప్తి, భగవంతుని దీవెనలు లభిస్తాయన్నారు.ప్రతి ఒక్కరూ సేవచేయలని,ప్రతి ఒక్కరిని ప్రేమించాలనేదే సాయిబాబా చెప్పిన మార్గమని గుర్తు చేసారు.ప్రతి ఒక్కరూ ఒక్కసారైనా పుట్టపర్తి క్షేత్రాన్ని దర్శించుకోవాలని, అక్కడ ప్రశాంతనిలయంలో గడిపితే ఖచ్చితంగా గొప్ప మానసికప్రశాంతతను పొంది, భవిష్యత్ కార్యాచరణ కోసం శక్తివంతంగా ఉత్తేజం గా తయారవుతారని అన్నారు.కార్యక్రమంలో శ్రీ సత్యసాయిసేవాసమితి బాధ్యులు గండేపల్లి తిరుమలరావు-లక్ష్మీ దంపతులతోపాటు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళి



భీమదేవరపల్లి, ఏప్రిల్ 24(మేజర్ న్యూస్ సూర్య):జమ్మూకశ్మీర్ పహెల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన వారికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిక క్రాంతి, ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్ర దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిఖ బాబు, నడిగోటి నరేష్, తిరుపతి, పాపక్క, శ్రీలత, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పిద్దాం

### ఉగ్రవాదుల పిరికి చర్యను ఒకటిగా తరిమికొడదాం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు



ములుగు, సూర్యప్రతిని ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్): జమ్మూ కాశ్మీర్ పెహల్గాం ప్రాంతంలో జరిగిన దుర్ఘటనలో మరణించిన ప్రతి ఒక్కరికి ఘనంగా నివాళులు అర్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఏఐసీసీ పిలుపు మేరకు, మంత్రి సీతక్క సూచనల మేరకు కాశ్మీర్ సంఘటనకు సంతాపంగా ములుగు జిల్లా కేంద్రంలో, అన్ని మండల కేంద్రాల్లో భారీగా కొవ్వొత్తులతో ప్రదర్శన చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గురువారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 05:00 గంటలకు జమ్మూ కాశ్మీర్ నందు జరిగిన పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ ములుగు జిల్లా కేంద్రంలో, ములుగు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని కోరారు. ఉగ్రవాదుల పిరికి చర్యలు సమిష్టిగా ఎదుర్కోవాలని, ఉగ్రముక్కల పిరికి చర్యలను తీవ్రంగా ఖండించారు. కాగా కొవ్వుత్తుల ర్యాలీకి భారీగా నాయకులు, ప్రజలు, శాంతి కాముకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మరణించిన వారికి ఆత్మశాంతిని కల్పించాలని ఈ సందర్భంగా అశోక్ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



గణపురం రూరల్ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం సీతారాంపురంలో జరిగిన వివాహ విందు కార్యక్రమంలో గణపురం మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొని గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య కుమార్తె అనూష, రాజు యాదవ్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే.కరుణాకర్ రెడ్డి గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి.పూర్ణచంద్ర రెడ్డి మాజీ ఎంపీటీసీలు మంద.అశోక్ రెడ్డి చెన్నూరి.రమాదేవి మధూకర్.గ్రామ కమిటీ అధ్యక్షులు ఇల్లబోయిన.భద్రయ్య పిల్లి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు,

## ఉగ్రవాదులది పిరికిపంద చర్య

### తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్





పరకాల, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ సూర్య: పహల్గామ్ లో ఉగ్రవాదుల చేతిలో చంపబడిన 26 మంది అమాయక పర్యాటకులపై దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఉగ్రవాదులది పిరికిపంద , అనాగరిక చర్య అని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజుద్దీన్ అన్నారు. పర్యాటకుల మీద దాడిచేసి బెదిరించాలని అనుకోవడం వారి పిరికితనానికి నిదర్శనం అన్నారు. ఇటువంటి దాడులకు భారత్ ఎప్పుడు భయపడదని తప్పని సరిగా ఉగ్రవాదులకు దీటైనా సమాధానం చెబుతామన్నారు. ఉగ్ర వాదుల దాడి లో మృతి చెందిన వారికి సంతాపాన్ని తెలిపారు. దాడిలో గాయపడిన 20 మంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.బాధిత కుటుంబాలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, దాడికి కారణమైన ఉగ్రవాదులను గుర్తించి, వారిని పెంచి ప్రోత్సహిస్తున్న ఉగ్ర వాద సంస్థలను సమూలంగా తుడిచి వేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు ఇకపై పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.

# రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### భూ భారతి తో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

### భూ భారతితో రైతుల భూములకు పటిష్టమైన రక్షణ

### ప్రతి రైతు భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



జఫర్ గడ్, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ సూర్య:భూ వివాదాల శాశ్వత పరిష్కారా నికి నూతన ఆర్ ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టంపై జఫర్ గడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను జిల్లా కలెక్టర్ గారు నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటితో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు.



ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా, పరిష్కరించడానికి అవకాశం ఉందని అన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని వెల్లడించారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని, కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డిఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లాడానికి అవకాశం కల్పించారని అన్నారు. ఈ చట్టం వల్ల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. అదే విధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులు కూడా పరిష్కారమవుతాయని తెలిపారు. భూదార్కార్డుల జారీ, ఇంటి స్థలాలు, ఆబాది, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఆర్డివో డి ఎస్ వెంకన్న, తహసీల్దార్ శంకరయ్య, ఎంపిడివో సుమన్, ఉప తాసిల్దార్ అనిల్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రెవెన్యూ శాఖ, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన పొట్లపల్లి

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్), ఏప్రిల్24,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో ఈ నెల 27 నుంచి 30 వరకు బొడ్రాయి పండుగ జరుగనున్నది.ఈ సం దర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడి యం శ్రీహరిని చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, గ్రామస్తులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి బొడ్రాయి పండుగకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పీఏసీస్ వైస్ ఛైర్మెన్ చిర్రనాగరాజు,మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్,చిల్పూర్ గుట్ట డైరెక్టర్ రత్నాకర్ రెడ్డి, శ్యామ్ సుందర్,వేల్పుల గట్టయ్య ,కన్నెబోయిన మల్లేష్,గుర్రం యాదగిరి, కారోబార్ జీడీ ఆనందం,బొట్టు చేరాలు,కలకోల చొక్కయ్య, కె.సంపత్ రాజ్,నారగొని నాగరాజు, జీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి ఉగ్రవాదుల దాడి జరగకుండాచూసుకోవడం మనందరి బాధ్యత

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చందు రాజ్

### దాడిలో మృతి చెందిన 27 మందికి కొవ్వొత్తులతో ఘన నివాళి

నెల్లికుదురు ఏప్రిల్ 24 మేజర్ న్యూస్(సూర్య): జమ్ము కాశ్మీర్లో మంగళ వారంజరిగిన పహల్గామ్లో జరిగిన దారుణమైన మరియు పిరికిపంద ఉగ్రవాద దాడిని మండల మానవతవాదులందరు తీవ్రంగా ఖండిస్తూన్నామని చందు రాజ్ యాదవ్ అన్నారు. గురువారం సాయంత్రంమండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘీభావ కోవ త్తుల ర్యాలీని ర్వహించారు. ఈ సందర్భంగా చందు రాజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ దాడికి పిరికిపంద చర్య అని, సమాజమంతా ఒక్కటిగా నిలబడి ఇలాంటి చర్యలు మరోసారి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సమాజంలోని అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మాజీ ఉపాధ్యక్షులునల్లని పాపారావు, రాసయాకిరెడ్డి, తోటరమేష్,కుక్కల ఐలయ్య ,చెట్ల సంతోష్,దుస్స యాకన్న, వంగలరా మచంద్రు, శీను, శ్రీకాంత్



తదితరులు పాల్గొన్నారు.